

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శుక్రవారం | అక్టోబర్ 27 2023 | www.navatelangana.com

మంత్రిని ఢీకొట్టే వారెవరో...?

- మహేశ్వరంలో బలమైన అభ్యర్థి కోసం కాంగ్రెస్ కసరత్తు
- సబితా ఇంద్రారెడ్డికి పోటినిచ్చే సీనియర్లతో అధిష్టానం చర్చలు
- మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్‌ను బరిలో నిలిపేందుకు వ్యూహం



రంగారెడ్డి జిల్లాలో 'కొడితే కుంబా స్థలాన్నే కొట్టాలి' అని కాంగ్రెస్ భావిస్తోంది. ఇందులో భాగంగా మహేశ్వరం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రత్యేక వ్యూహాలు రచిస్తోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్ లో చేరిన మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఓడించేందుకు బలమైన అభ్యర్థి కోసం అన్వేషణ చేస్తోంది. జిల్లాలో పట్టు ఉన్న నాయకుడిని బరిలో నిలిపేందుకు అధిష్టానం కసరత్తు చేసింది. ఇందులో భాగంగానే ఒకరిద్దరు నేతలతో ఢిల్లీ పెద్దలు చర్చలు జరిపినట్టు సమాచారం. మంత్రిపై బలమైన నాయకుడు పోటీ చేస్తే మహేశ్వరం నియోజకవర్గంలో పొలిటికల్ వార్ రసవత్తరంగా మారనుంది.

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

2లో...

తనిఖీల్లో.. రూ.2 లక్షల 48వేలు పట్టివేత

- ఎన్నికల కోడ్ ను అందరు పాటించాలి
- పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

ఎన్నికల కోడ్‌ను అందరూ పాటించాలని తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి తెలియజేశారు. తాండూరు పట్టణ కేంద్రంలో గురువారం జరిగిన తనిఖీలలో ఇద్దరు వ్యక్తుల నుంచి వేరు వేరుగా రూ.2లక్షల 48 వేల సీజ్ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలలో ఉన్నందున తనిఖీలు ముమ్మరం చేసినట్టు తెలిపారు. పట్టణంలోని ఇందిరా చౌరస్తా వద్ద తనిఖీలు చేపడుతుండగా ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.లక్ష 12 వేలు, మరో వ్యక్తి నుంచి రూ.లక్ష 36 వేలను పట్టుకున్నట్టు తెలిపారు. వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ మొత్తం రూ.2లక్షల 48 వేలను సీజ్ చేసి, స్క్రీనింగ్ కమిటికి అప్పగిస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రూ. 50 వేలకు మించి నగదును తరలించొద్దని సూచించారు. అంతకుమించి ఉన్న నగదుకు ఆధారాలు ఉండాలన్నారు.

ప్రజలు బీఆర్ఎస్‌పై తిరుగుబాటుకు సిద్ధమయ్యారు

- రాష్ట్రంలో 80సీట్లు గెలుస్తాం
- 31న కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజాభేరి బహిరంగ సభ
- టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి



నవతెలంగాణ-ఆమనగల్

రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలంతా బీఆర్ఎస్‌పై తిరుగుబాటుకు సిద్ధమయ్యారని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. బీఆర్ఎస్ పాలన నుంచి విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌తో కలసి వస్తున్నారని ఆయన చెప్పారు. ఆమనగల్ పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లురవి మాట్లాడారు.. సుస్థిర ప్రజాస్వామ్య పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని విశ్వసించిన ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కేసీఆర్ అరాచక పాలనకు చరమగీతం తప్పదన్నారు. కాంగ్రెస్‌కు లభిస్తున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ నేతలకు ఓటమి భయంతో వణుకు మొదలైందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 80 స్థానాలు గెలుచుకొని అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెల్చుకుంటుందని చెప్పారు. రైతుబంధు, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలు ఇవ్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్‌పై దుష్ప్రచారానికి ఒడిగట్టిందని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం అవినీతి పాలన, పాపాలకు ప్రజాక్షేత్రంలో తగిన శిక్ష తప్పదు అన్నారు. ఈ నెల 31న కొల్లాపూర్‌లో పాలమూరు ప్రజాభేరి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, వస్పుల శ్రీశైలం, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఎండి ఫరీద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కదలికలేని కాంగ్రెస్.. కాలు దువ్వుతున్న బీఆర్ఎస్

- ఇంటింటికీ బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి
- ఇంకా ఖరారు కాని కాంగ్రెస్ అభ్యర్థిత్వం
- రెండో విడతల కోసం ఎదురు చూపులు
- అయోమయంలో కాంగ్రెస్ క్షేత్రస్థాయి క్యాడర్
- మొదటి జాబితాలో పేరు రాకపోవడంతో ప్రచారానికి దూరం
- పార్టీ నేతలను కలుస్తున్న బీజేపీ అభ్యర్థి
- రసవత్తరంగా ఇబ్రహీంపట్నం రాజకీయం

7లో...

పాషా, నరహరిల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్
- వీరుల త్యాగాలను స్మరించుకున్న నేతలు
- జిల్లా వ్యాప్తంగా పాషా, నరహరిల 34వ వర్ధంతి

8లో...

పరిగి సబ్ స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన

- ట్రాన్స్‌ఫార్మర్ విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై నిరసన
- పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన
- ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ చేయించాలని డిమాండ్



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని సబ్ స్టేషన్ ఎదుట పలు గ్రామాల రైతులు ఆందోళన చేపట్టారు. కాలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను రిపేర్ చేయ కుండా జ్యాప్యం చేస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని హైదరాబాద్- బీజాపూర్ హైవేపై బైఠాయించి నిరసన తెలిపారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్న ట్రాక్టర్‌ను రోడ్డుకు అడ్డంగా పెట్టి రాస్తారోకో నిర్వహిం చారు. విద్యుత్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రాన్స్ ఫార్మర్‌రిపేర్ చేయమంటే పండగ పేరు చెప్పి తమను సబ్ స్టేషన్ చుట్టూ తిప్పుకుంటున్నారని, విద్యుత్ లేక పంటలన్నీ ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ చేసి ఇవ్వాలని డిమాం డ్ చేశారు. రైతుల నిరసనతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులతో మాట్లాడతామని హామీ ఇవ్వడంతో రైతులు తమ నిరసన విరమించారు.





తలకొండపల్లి : మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన మాస్టర్ మహేష్ అబోవ్ 18 కరాటేలో గోల్డ్ మెడల్ సాధించాడు. దాంతో మహేష్‌ను జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సన్మానించారు. మాజీ ఎంపీటీసీ నరసింహ, కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం కన్వీనర్ మోకురాల అశోక్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు కేశవ్ గౌడ్, కరాటే మాస్టర్ సతీష్ పాల్గొన్నారు.

కొడంగల్ స్ట్రాంగ్ రూమ్‌కి చేరుకున్న ఈవీఎంలు, వీవీ ప్యాడ్లు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్‌లో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రం నుంచి రెండు ప్రత్యేక వాహనాల్లో పోలీసు బందోబస్తు మధ్య ఈవీఎంలు, వీవీ ప్యాట్లు కొడంగల్‌కి చేరుకున్నాయి. కొడంగల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్ పర్యవేక్షణలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీ ప్యాడ్లు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. 343 బ్యాలెట్ ఈవీఎంలు, 385 వీవీ ప్యాడ్లు, కంట్రోల్ యూనిట్లు 343 పోలింగ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. వీటిని అత్యంత భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణ, ప్రత్యేక పోలీసు రక్షణ స్ట్రాంగ్ రూములలో ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూములో ఈవీఎంలను భద్రత పరిచి గదులను సీజ్ చేశారు. పోలింగ్ రోజు మాత్రమే ఈవీఎంలు, వీవీ ప్యాడ్లను ఆయా పోలింగ్ స్టేషన్లకు తరలిస్తామని కొడంగల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు. గట్టి పోలీసు భద్రత, సాంకేతిక నిఘా పర్యవేక్షణలో ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉంటాయన్నారు. 24 గంటల పాటు స్ట్రాంగ్ రూములకు పోలీసు భద్రతను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ విజయ్‌కుమార్, దౌల్తాబాద్ మండల తహసీల్దార్ విజయ్‌కుమార్, సీఐ రాములు, ఎస్సై భరత్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌కుమార్, ఆర్ఐ శృతి, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

హస్తం పేదల నేస్తం

- అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు చేస్తాం
- కాంగ్రెస్ నాయకులు బుయ్యని మనోహర్ రెడ్డి





నవతెలంగాణ-తాండూరు రూరల్

హస్తం పేదల నేస్తం అని, అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు మండలం అంతారం, చెంగోల్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయ కులు, చెంగోల్ ఎంపీటీసీ రత్నమాల రాము కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలన్నారు. బీఆర్ఎస్ హయంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. సంక్షేమ పథకాలు పార్టీ నేతలకు ఇచ్చారన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, ఎంపీటీసీ రత్నమాల రాము, సీనియర్ నాయకులు.గోపాల్ రెడ్డి, వడ్డే శ్రీనివాస్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే తగిన గుణపాఠం తప్పదు

- వీర్లపల్లి శంకర్‌పై తప్పుడు ప్రచారం సరికాదు
- టీపీసీసీ సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్

నవతెలంగాణ-షాద్ నగర్



తప్పుడు ప్రచారం చేస్తే తగిన గుణపాఠం తప్పదని, కాంగ్రెస్ అభ్యర్థిని మారుస్తున్నారని సోషల్ మీడియాలో వచ్చిన వార్త అవాస్తవమని టీపీసీసీ సభ్యులు మహమ్మద్ అలీఖాన్ బాబర్ అన్నారు. గురువారం వీర్లపల్లి శంకర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీర్లపల్లి శంకర్ పై తప్పుడు ప్రచారం సరికాదని, అధికార పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా అభ్యర్థిని మారుస్తున్నారని ప్రచారం చేయడం హేయమైన చర్య అని అన్నారు. పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అధికార పార్టీ మార్పు కోసం ప్రజల మద్దతుతో పెద్ద ఎత్తున వీర్లపల్లి శంకర్ ఉద్యమిస్తున్నారని, గ్రామాలకు గ్రామాలు కాంగ్రెస్ పార్టీలో కలుస్తున్నాయని ఇలాంటి సమయంలో శంకర్‌కు వస్తున్న ఆదరణ చూడలేక ఓ ఛానల్ ద్వారా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు రఘు, కృష్ణారెడ్డి, అసద్ ముక్తార్ అలీ, చెన్నయ్య, బాలరాజ్ గౌడ్, శీను నాయక్, దర్శన్, హుస్సేన్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని ఢీకొట్టే వారెవరో..?

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌కు పట్టున్న నియోజకవర్గం మహేశ్వరం. ఇక్కడ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమె జిల్లాలోనే బలమైన నాయకురాలు. ప్రస్తుతం కూడా నియోజకవర్గంలో ఆమెకు అనుకూలంగా ఉన్నట్టు సర్వేలు చెబుతున్నాయి. దాంతో ఆమెను ఢీకొట్టేందుకు ప్రతిపక్ష పార్టీలు బలమైన అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచి అనంతరం బీఆర్ఎస్‌లోకి మంత్రి చేరిన విషయం విధితమే.. ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్న కాంగ్రెస్.. పార్టీ మారిన వారిని ఓడించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఈ నేపథ్యంలోనే మంత్రిపై పార్టీ సీనియర్ నాయకుడు లేదా గట్టి పోటీనిచ్చే నాయకుడిని నిలబెట్టేందుకు పార్టీ వ్యూహాలు రచిస్తోంది. నియోజకవర్గంలో స్థానికులైన బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాతనర్సింహారెడ్డిలు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నప్పటికీ వీరిని పక్కన పెట్టినా మంత్రిని ఢీకొట్టే వారికే టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో పలువురి పేర్లను పరిశీలించింది. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ (కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి)ని మహేశ్వరం నుంచి బరిలో నిలిపేందుకు ఆలోచనలు చేస్తోంది. ఇదే విషయంపై ఆయనతో అధిష్టానం పెద్దలు చర్చలు జరిపినట్టు తెలుస్తోంది.

మహేశ్వరంలో పోటీకి ససేమిరా..!

మహేశ్వరం నియోజకవర్గంపై గురిపెట్టిన ఆయా రాజకీయ పార్టీలు సబితా రాజకీయ ఎత్తుగడలను చిత్తుచేయగల సామర్థ్యం ఉన్న నాయకులకు అవకాశం ఇచ్చేందుకు ప్రయత్నాలు చేపట్టాయి. బీజేపీ మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని బరిలో నిలిపేందుకు ప్రయత్నం చేసింది. దానికి కొండా ససేమిరా అనడంతో గత్యంతరం లేక స్థానికుడు బీజేపీ సీనియర్ నాయకులు అందెల శ్రీరాములుకు టికెట్ కేటాయించింది. కాంగ్రెస్ సైతం ఇక్కడ పాగా వేయాలన్న లక్ష్యంతో తమ వ్యూహాలను రచిస్తోంది. స్థానికులకు అవకాశం ఇస్తే చేజారిపోయే అవకాశం లేకపోలేదని భావిస్తున్న అధిష్టానం.. గెలుపు గుర్రాల కోసం ప్రయత్నాలు చేస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిని బట్టి మహేశ్వరం రాజకీయం ఎటు మలుపు తిరుగుతుందో తేలనుంది. మంత్రి సబితాఇంద్రారెడ్డిపై ఎవరు పోటీ చేస్తారు అనేది కాంగ్రెస్ రెండో జాబితాలో తేలనుండడంతో ఆ లిస్టుపై ఉత్కంఠ నెలకొంది. అభ్యర్థిని బట్టే గెలుపోటములు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

రేపు చేవెళ్లలో కాంగ్రెస్ ప్రచార సభ



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్లలోని శంకర్‌పల్లి చౌరస్తాలో ఈ నెల 28న సాయంత్రం 6 గంటలకు కాంగ్రెస్ ప్రచార సభ నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీం భరత్ తెలిపారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 18 నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర 28వ తేదీన చేవెళ్లకు చేరుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సభ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కర్నాటక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులందరూ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ పెంటయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బేకులపల్లి శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-తాండూరు రూరల్

మండలంలోని వీరారెడ్డిపల్లి, బిజ్వార్ గ్రామాలకు చెందిన యువకులు సర్పంచ్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి తాండూర్ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూస్తే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు తెలిపారు. మూడో సారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్‌తోనే తాండూర్ అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మండల రైతుబంధు కోఆర్డినేటర్ రామలింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాకేష్‌గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ గెలుపు ఖాయం'

నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్ గెలుపు ఖాయమని డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 'గడప గడపకు కాంగ్రెస్- పల్లె పల్లెకు రామ్మోహన్ అన్న' అనే నినాదంతో గురువారం పరిగి మండలం నజీరాబాద్, హనుమాన్ గండి, రంగాపూర్ తండా, రంగాపూర్, బసిరెడ్డిపల్లి, మాదారం, పేట మాదారం, పోల్కంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ ఆరు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు లాల్‌కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షుడు భూమనగారి పరశురాంరెడ్డి, పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, పార్టీ నాయకులు చిన్న నర్సింలు, పాలాద్రి శ్రీను, అనేం ఆంజనేయులు, నజీర్ భయ్, సర్పంచ్లు వెంకట్రాంరెడ్డి, పెంటయ్య, రాజపుల్లారెడ్డి, హర్షద్, షాయబ్, నాగవర్ధన్, రామకృష్ణారెడ్డి, గణేష్ పాల్గొన్నారు.



'అంజన్న విజయం ఖాయం'



నవతెలంగాణ-కేశంపేట

అభివృద్ధికి పట్టం కట్టడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారని, షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజన్నకు వచ్చే ఎన్నికలలో విజయం ఖాయమని ఆ పార్టీ యువ నాయకులు వై.మురళీయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం కేశంపేట మండలం లేమామిడి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ గోగు వెంకట్ నారాయణరెడ్డిని పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మురళీ యాదవ్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏండ్లలో ప్రజల అభివృద్ధికి అంజయ్య యాదవ్ ఎంతో పాటుపడ్డారని, షాద్‌నగర్ అభివృద్ధికి అంజయ్య యాదవ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. మళ్లీ వీరినే గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి, నాయకులు జగదీశ్వర్ గౌడ్, వెంకటరెడ్డి, శ్రీశైలంగౌడ్, జమాల్ ఖాన్, చంద్రశేఖర్‌రెడ్డి, యాదగిరిరావు, బాల్‌రాజ్‌గౌడ్, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, పర్వత్‌రెడ్డి, నవీన్ కుమార్, ప్రేమ్‌కుమార్‌గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీరాములు, జగన్‌రెడ్డి, శేఖర్, నిరంజన్, రాములు నాయక్, జంగా చారి, రంగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

పాషా, నరహరి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామ్‌చందర్

నవతెలంగాణ-కందుకూరు

కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం పాషా నరహరి ప్రాణ త్యాగం చేశారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామ్‌చందర్ అన్నారు. పాషా నరహరి 34 వర్ధంతి సందర్భంగా కందుకూరు మండలం నేదునూరు గ్రామంలోని పాషా-నరహరి స్థూపం, మండల కేంద్రంలో పాషా-నరహరి స్మారక కేంద్రంలో పార్టీ మండల కార్యదర్శి బుద్దీరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన గొప్ప వీరులు పాషా, నరహరి అన్నారు. వారి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. మండల కమిటీ సభ్యులు బుట్టి బాలరాజు, అంకగళ్ల కుమార్, ఆర్. శేఖర్, జి.కుమార్, బాలయ్య, పాల్గొన్నారు.





మర్పల్లి : మండలంలోని కొత్లాపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు గ్యారెంటీ కార్డులు ఇంటింటికీ పంపిణీ చేసి చేతి గుర్తుకు ఓటు వేయాలని గ్రామంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వైద్యనాథ్, రాములు, శివరాజ్, శ్రీనివాస్, నాయకులు శేఖర్, రవి, మైపాల్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



తలకొండపల్లి : మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన జమ్ముల వెంకటయ్య అనారోగ్యంతో మృతిచెందిం ది. బీజేపీ నాయకులు తలోజీ ఆచారి ఆదేశాల మేరకు ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శానమోని పాండు బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అంద జేశారు. నాయకులు లక్ష్మణరావు, జంగయ్య, రమేష్, ఈదమ య్య, విజయ్, పవ న్, మోహన్, రాజు, నరేష్, శీను, సైదులు, రవి, నాగరాజు, రామస్వామి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే కర్నాటక కూలీలతో ర్యాలీ

- తెలంగాణలో ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- బ్రోకర్ ఎవరో ప్రజలకు తెలుసు
- కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కొడంగల్

ఓటమి భయంతోనే కోడంగల్‌లో కర్నాటక కూలీలతో బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించారని, తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు అమలు చేసి పక్క రాష్ట్రాలలో ఉన్న పథకాల గురించి మాట్లాడాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, టీపీసీసీ ప్రతినిధి ఎండి యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు అన్నారు. కోడంగల్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కర్నాటక నుంచి నుంచి కొంతమంది రైతులను తీసుకువచ్చి కోడంగల్‌లో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా చేయాలని ర్యాలీ నిర్వహిం చారని అన్నారు. ఇది పూర్తిగా విఫలమైందన్నారు. కర్నాటక నుంచి వచ్చినవారు రైతులు కాదని, బీజేపీ నుంచి వార్డు మెంబర్లు చేసి.. ఓడిపోయిన వారిని తెలిపారు. ఈ ఘటనతో బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని తేలిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చాలామంది రైతులకు ఇప్పటివరకు రుణమాఫీ కాలేదన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు. వ్యక్తిగత దూషణలకు దిగితే చేతల ద్వారా సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. కొడంగల్‌లో బీఆర్ఎస్‌ను ఓడిస్తామన్నారు. కర్నాటక కూలీలు చేసిన ర్యాలీకి సహకరించిన వారిపై ఎన్నికల అధికారి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నయీం ,మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్, పట్టణ కార్యదర్శి రాము, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, తార్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

'శేరిలింగంపల్లి బీజేపీ టికెట్ యోగానంద్‌కే ఇవ్వాలి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి బీజేపీ టికెట్ గజ్జల యోగానంద్‌కు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు పార్టీ రాష్ట్ర నాయకులను గురువారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్జల యోగానంద్‌కు పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తే అన్ని వర్గాల వారు సంఘీభావం తెలుపుతారని వారు చెప్పారు. 'మీ సమస్య మా పోరాటం' అనే నినాదంతో ప్రజా సమస్యలు నిత్యం పరిష్కరిస్తూ జననేతగా యోగానంద్ పేరు గాడించారని తెలిపారు. యువత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ విషయాలను పార్టీ పరిగణలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులు పాల్గొన్నారు.

పాషా, నరహరి పోరాటాలకు మార్గదర్శకులు

- సీఐటీయూ మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-గండిపేట్

పాషా, నరహరి కమ్యూనిస్టుల పోరాటాలకు మార్గదర్శకులని సీఐటీయూ గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కకుమార్ అన్నారు. గురువారం గండిపేట్ మండలం నేమలినగర్‌లో సీపీఐ(ఎం), సీఐటీయూ ఆధ్వర్యంలో పాషా, నరహరిల 34వ వర్థంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాషా, నరహరిలు ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కార్మికుల కోసం వారి జీవితాలను త్యాగం చేశారని కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నార. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎం.అశోక్ నాయకు లు రఘు, కుమార్, నాగేష్‌గౌడ్, వెంకటేష్, రవి, సురేష్, మహేష్ పాల్గొన్నారు.

జపాల్‌లో పాషా, నరహరి వర్థంతి



నవతెలంగాణ-మంచాల


మండలంలోని జపాల్ గ్రామంలో పాషా, నరహరి 34వ వర్ధంతిని గురువారం నిర్వహిం చారు. సీపీఐ(ఎం) గ్రామ కమిటీ కన్వీనర్ యాట పాండు ఆధ్వర్యంలో పాషా, నరహరి చిత్రపటా లకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అన్నారం లెనిన్, సయ్యద్ హాఫిజ్ పాషా, సర్పంచ్ సయ్యద్ నహీదా రావుఫ్, ఎంపీటీసీ లట్టుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, శాఖ కార్యదర్శులు పి.అంజ నేయులు, ఎల్.ప్రభాకర్, ఎన్.హరి కృష్ణ, వై.ముత్తయ్య, గ్రామ కమిటీ సభ్యులు ఎల్.నర్సి రెడ్డి, ఎన్.కృష్ణ పాల్గొన్నారు.

'మరోసారి ఆదరించి ఆశీర్వదించండి'



నవతెలంగాణ-పరిగి

మరోసారి ఆదరించి ఆశీర్వదించండి అని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి మండలం పరిధిలోని బసిరెడ్డిపల్లి గ్రామం నుండి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గతంలో కొప్పుల హరీశ్వర్‌రెడ్డి సెంటిమెంట్‌గా ప్రతిసారి బసిరెడ్డిపల్లి నుండి ప్రచారాన్ని ప్రారంభించే వారు. గతేడాది కూడా మహేష్ రెడ్డి బసిరెడ్డిపల్లి గ్రామం నుండే తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. దాంతో ఈసారి కూడా అచ్చొచ్చిన బసిరెడ్డిపల్లిలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని, ఇంటి ఇంటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని అన్నారు. నేడు ప్రతి గడపకూ ఏదో రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మొద్దు అంటూ చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్ రావు, జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్, సీనియర్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆరుట్ల గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్, గ్రామస్తులు గుడ్డి మల్ల చంద్రయ్య, ఎన్నుదుల సురేష్, మాసయ్యగౌడ్, అశ్రఫ్, రాజుగౌడ్, తదితరులు ఉన్నారు..

28 నుంచి కాంగ్రెస్ విజయ భేరి బస్సు యాత్ర

నవతెలంగాణ-పరిగి

ఈ నెల 28వ తేదీ నుంచి వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ విజయ భేరి బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని డీసీపీ అధ్యక్షుడు, పరిగి అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి రెండో విడత యాత్ర ప్రారంభం కానుందని తెలిపారు. ఈ యాత్రకు టీపీసీసీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క హాజరుకానున్నారని తెలిపారు. పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



'రైతుబంధుపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం దారుణం'

నవతెలంగాణ-చేవెళ్ల

రైతు బంధు పై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్ కు పిర్యాదు చేయడం దారుణమని బీఆర్ఎస్ చేవెళ్ల అధ్యక్షులు ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్ మండిపడ్డారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పథకాలపై ఈసీకి ఫిర్యాదు చేయడం ఏంటనీ ప్రశ్నించారు. రైతుబంధు నిలిపి వేయాలని డిమాండ్ చేస్తున్న వారు ఆరు గ్యారంటీ పథకాలను ఎలా ఇస్తారన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 11 సార్లు రైతుబందు ఇచ్చిందని గుర్తు చేశారు. రబీ సీజన్ లో రైతులకు అన్యాయం చేసే పని పెట్టుకున్నారని దుయ్యాబటారు. ప్రజలంతా సీఎం కేసీఆర్ వెంట నడుస్తున్నారని.. కాంగ్రెస్ ఓర్వలేక ఇలాంటి కుట్రలకు దిగిందన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసి మాలతీ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ శివ ప్రసాద్, సర్పంచ్ మల్లారెడ్డి, నరహరి రెడ్డి, శ్రీలత ప్రభాకర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నరేందర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



తాండూరులో సెంట్రల్ ఫోర్స్ రూట్ మార్చ్




నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలోని ఇందిరా నగర్, మల్‌రెడ్డిపల్లి కాలనీలలో ఎస్ఎస్‌బీ సెంట్రల్ ఫోర్స్, లోకల్ పోలీస్ అధికారులతో రూట్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రూట్ మార్చ్‌లో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను, ఏరియా డామినేషన్ రాబోయే ఎన్నికల సందర్భంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలు జరగకుండా ఉండేవిధంగా ఈ రూట్ మార్చ్ నిర్వహించారు. తాండూరు డీఎస్పీ శేఖర్‌గౌడ్, తాండూర్ రూరల్ ఇన్స్‌స్పెక్టర్ రాంబాబు, తాండూరు పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూ డి గాంధీ, ఆయన సతీమణి శ్యామ్మలుదేవిలకు పట్టువ స్త్రాలు అంజేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయంలో పూజ లు నిర్వహించారు. దేవాలయ ట్రస్టీ, మాజీ కౌన్సిలర్ గుఱ్ఱపు రవీందర్‌రావు గుఱ్ఱపు విజయలక్ష్మిలు ఎమ్మెల్యే దంపతులకు పట్టువస్త్రాలు సమర్పించారు.



మర్పల్లి : మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పడమటి శ్రీనివాస్ తండ్రి కృష్ణయ్య పటేల్(రిటైర్డ్ పట్వారి) గురువారం మృతి చెందారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బిల్కల్ గ్రామంలో ఆయన అంతక్రియల్లో పాల్గొన్నారు.

ప్రజల ఆదరణ కారు వైపే..

- అందరి చూపు కారు గుర్తు వైపే
- వికారాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్
- మండలంలో జోరుగా ప్రచారం



నవతెలంగాణ-ధారూర్

ప్రజల ఆదరణ కారు వైపే ఉందని, అందరి చూపు కారు గుర్తు వైపేనని వికారాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మండలం పరిధిలోని అంతరం, మొమి న్కలాన్, మోమిన్ కుర్ధు, రాజపూర్, నాగారం, కు మ్మర్పల్లి, దోర్నాల, మైలారం, తరిగోపుల, నాగ్ సాన్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. వికారాబాద్‌కు డిగ్రీ కళాశాల, నూతన బ్రిడ్జి షాంక్షన్, మెడికల్ కళాశాల తెచ్చిన ఘనత తమదే అన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కే. సుజాత వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్, పార్టీ రాష్ట్ర నాయకుడు వడ్ల నందు, మండల అధ్యక్షులు రాజు నాయక్, మండల సీనియర్ నాయకులు, పార్టీ మాజీ అధ్యక్షులు కే. వేణుగోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్, మండల ప్రధాన కార్యద ర్శులు కావాలి అంజయ్య, రాజు గుప్తా, మండల రైతు బంధు సమన్వయ కమిటీ అధ్యక్షుడు వెంకటయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్, మండల యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రైమతుల్ల ఖాన్, హాఫిజ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, అయా గ్రామాల పార్టీ కమిటీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సమావేశం విజయవంతం చేయాలి

- పార్టీ మండల అధ్యక్షులు కే. చంద్రారెడ్డి



నవతెలంగాణ-శంషాబాద్

నేడు శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ ఎస్వీఆర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు కే.చంద్రారెడ్డి కోరారు. గురువారం పెద్ద షాపూర్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టి. ప్రకాష్‌గౌడ్ గెలుపు కోసం చేయాల్సిన ప్రచారం గురించి సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నీరటి రాజుముదిరాజ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్‌రావు, చిన్న గోల్కొండ పీఏసీఎస్ చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్, సర్పంచ్ దేవానాయక్, నాయకులు లాల్‌సింగ్, డి. శ్రీనివాస్, ఉదయ్‌గౌడ్, రామునాయక్, గోపాల్ నాయక్, బి.లక్ష్మారెడ్డి, కత్తుల చంద్రబాబు, లక్ష్మణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్‌పల్లి మాజీ సర్పంచ్ సిద్దేశ్వర్ తల్లి మృతి

- పరామర్శించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-శంషాబాద్

సుల్తాన్‌పల్లి మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్ మాతృ మూర్తి మరణించారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి గురువారం సుల్తాన్‌పల్లి గ్రామంలో ఆయన కుటుంబాన్ని పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్ర మంలో పెద్దషాపూర్ ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, కవ్వగూడ ఎంపీటీసీ యాటకారి సంగీత సిద్ధేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి ఊరేగింపు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మియాపూర్ హనుమాన్ టెంపుల్‌లో కొలువుదీరిన దుర్గ మాత అమ్మవారి నిమజ్జనాన్ని మియాపూర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. 100 గ్రాముల వెండి ఆభరనాణ్ణి వేలం పాట వేయగా నల్లగండ్ల శ్రీనివాస్‌ముదిరాజ్ రూ.రెండు లక్షల 51 వేలకు దక్కించుకున్నాడు. మరో నాణాన్ని రూ.25 కూపన్ 50 గ్రాముల వెండి ఆభరణం లక్కీ డ్రా ద్వారా సాయికుమార్ యాద వ్ అనే వ్యక్తి దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో రాంచందర్ ముది రాజ్, అశోక్ ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, మోహన్ ముదిరాజ్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, జగదీశ్వర్ గౌడ్, నాయకులు గౌతమ్ గౌడ్, కష్ణ పటేల్, నాగుల్‌గౌడ్, కూన సత్యం గౌడ్, మహేందర్ ముదిరాజ్, పురిషోత్తం యాదవ్, దాత్రినాథ్గౌడ్, మన్నెసురేష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, నరేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

'పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలి'



నవతెలంగాణ- ఆదిభట్ల

పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటా లు నిర్వహించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గ రాములు అన్నారు. గురువారం ఆదిభట్ల మున్సిపల్ ఆఫీస్ వద్ద పాషా, నరహరి 34వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగావ వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి, అంటరానితనంపై పాషా, నరహరి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. ప్రజలను చైతన్యం చేస్తున్న వీరిని ఆర్ఎస్ఎస్ గుండాలు హత్య చేశారని గుర్తు చేశారు. వారు మరణించిన వారి ఆశయాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. సీఐటీయూ మండల నాయకులు తులసిగారి నరసింహ మాట్లాడు తూ ప్రజా పోరాటాలే కామ్రేడ్ పాషా, నరహరిలకు నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెంటయ్య, రంజిత్‌కుమార్, కార్మికులు జయమ్మ, భూదేవి, సుజాత, జయమ్మ, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తులు పాషా, నరహరి

- భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రామ్మోహన్‌రావు



నవతెలంగాణ-రాజేంద్రనగర్

పేద ప్రజల సమస్యల పరిష్కారానికే రాజీలేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తులు పాషా, నరహరి అని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రామ్మోహన్ రావు అన్నారు. బుద్వేల్ బన్సీలాల్ నగర్ చౌరస్తాలో పాషా నరహరి 34వ వర్ధంతి కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రకు మార్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాషా, నరహరి చిన్నప్పటి నుంచి అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తు లని, కష్టాల్లో ఉన్న పేద ప్రజలను వారి సమస్యలను దూరం చేయడానికి అనునిత్యం పోరాటం చేశారని గుర్తు చేశారు. పాషా నరహరి పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని స్పష్టం చేశారు. పోరాడితే పోయేది లేదు బానిస సంకెళు తప్ప అనే నినాదంతో మనమందరం మన హక్కుల కోసం ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు స్వామి, వెంకటయ్య, చంద్రశేఖ ర్, ఈశ్వరయ్య నాగమణి, స్వాతి, కృష్ణనాయక్, నర్సింగ్, రాజు మన్యం, జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా

- పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పడిగళ్ళ అశోక్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వికారాబాద్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పడిగళ్ళ అశోక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ వికారాబాద్ ప్రాంతంలో 20 ఏండ్లుగా విద్యార్థి, కార్మిక, సామాజిక, ఉద్యమాలలో పనిచేస్తున్న ఈ ప్రాంతంలో ప్రజా సమస్యలు వాటిపైన సంపూర్ణ అవగాహన ఉన్నటువంటి వ్యక్తిగా స్థానిక వికారాబాద్ వాసిగా 2004 నుంచి 2016 వరకు విద్యార్థి సంఘంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయిలో పనిచేసిన అనుభవం ఉందన్నారు. స్థానిక వికారాబాద్ నియోజకవర్గంలో స్థానిక సమస్యల పైన సుదీర్ఘమైన పోరాటం చేసినట్టు గుర్త చేశారు.

'వీర సైనికుల త్యాగాలను స్మరించుకోవాలి'



నవతెలంగాణ-శంకర్‌పల్లి

దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైని కుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య, మొయినాబాద్ ఎంపీడీవో సంధ్య పిలుపునిచ్చారు. 'మేరీ మట్టి మేరీ దేశ్ కి' కార్యక్రమంలో భాగంగా గురు వారం శంకర్‌పల్లి మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో పదవి విరమణ పొందిన అశోక్‌ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ఉండి వారి ప్రాణాలను లెక్కచేయకుండా మన కోసం పోరాడి వీర మరణం చెందిన సైనికుల త్యాగాలను ప్రతి ఒక్కరూ మర్చిపోకుండా ఎప్పటికప్పుడు స్మరించుకోవాలన్నారు. మేరీ మట్టి మీరు దేశ్ అనే నినాదంతో వారు మన దేశాన్ని కాపాడుకోవడం కోసం సరిహద్దులో రాత్రింబవళ్లు ఎండనక వాహనానక సైనికులు ఎంతో కష్టపడుతున్నా రని అన్నారు. వారిని స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గీత, సూపరింటెండెంట్ రవీందర్, ఏపీవో నాగభూషణం, ఏపీఎం భీమయ్య, ఐకేపీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.







మండల పరిధిలోని బొంపల్లి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అల్పాహార కార్యక్రమాన్ని దోమ మండల విద్యాధికారి హరిశ్చంద ప్రారంభించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ.షఫీ,సీఆర్పీ వెంకటేష్, ఎస్.యం.సి చైర్మన్ అనంతయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-దోమ**



ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది తలకొండపల్లి మండలంలో రాజకీయం రోజు రోజుకు మరింత వేడెక్కుతుంది. గురువారం కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసం ఖానాపూర్‌లో వీరన్నపల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, జంగారెడ్డి పల్లి సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. **నవతెలంగాణ-తలకొండపల్లి**



గిరిజన తండాలు అన్ని కాంగ్రెస్ వైపే

- భారీ మెజార్టీతో టీఆర్ఆర్ విజయం ఖాయం
- డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల



గిరిజన తండాలలో ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ తమ్మన్న గారి రామ్మోహన్‌రెడ్డి విజయం ఖాయమని డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం కుల్కచర్ల మండలం తిరుమలపూర్, జీతుల తండాలలో ఇంటింటికి తిరిగి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి రాష్ట్రంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలు, తండాలు అభివృద్ధి చెందాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కనకం మొగులయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ మాజీ ఎంపీపీ అంజలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేష్, లాల్ సింగ్ తండా అధ్యక్షులు గోపాల్ నాయక్, బండమీద తండా అధ్యక్షులు విష్ణు నాయక్, జీతులతండా అధ్యక్షులు కిషన్ నాయక్, హనుమంతు, వెంకట్, రవి, అనిల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను తరిమికొట్టండి

- రైతుల పాలిట కాంగ్రెస్ శాపం
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు



అధికారంలోకి రావడమే పరమావధిగా ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరమికొట్టాలని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గ్యారెంటీ స్కీంల పేరుతో పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు చేతులెత్తేసిందని మండిపడ్డారు. రైతుబంధు పథకం కింద రైతులకు అందించే పెట్టుబడి సహాయంను నిలుపుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేయడంపై ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. రైతులతో పెట్టుకుంటే కాంగ్రెస్‌కు పుట్టగతులుండవు అని హెచ్చరించారు. రానున్న ఎన్నికలలో రైతులు కాంగ్రెస్ పార్టీని తరిమికొడుతారని అన్నారు. అధికారంలోకి వస్తే 3 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని ఒకరు..రైతుబంధు సహాయంను నిలిపివేయాలని మరొకరు ఇలా కాంగ్రెస్ నేతలు రైతులకు నిండా ముంచే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే నవంబర్ నెలలో రబీ సీజన్‌కు సంబంధించి రైతులకు రైతుబంధు కింద పెట్టుబడి సహాయంను అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ అడ్డుకునేందుకు కుట్ర చేయడం శోచనీయం అని అన్నారు. ఇప్పటికే కర్ణాటకలో రైతులు మోసపోయారని..తెలంగాణలో కూడా రైతులు మోసపోకుండా జాగ్రత్త పడాలని అన్నారు. రానున్న ఎన్నికలలో రైతు వ్యతిరేకి కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

పట్టణంలో పైలెట్ పాదయాత్ర

- నేటి నుంచి మూడు రోజులు పాదయాత్ర
- ఎన్నికల సమరానికి సిద్ధమైన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలో నేటి నుంచి మూడు రోజుల పాటు తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పట్టణంలో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. పట్టణంలో పాదయాత్రను విజయవంతం చేసేందుకు గురువారం ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాదయాత్రను విజయవంతం చేసేందుకు నాయకులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సందర్భంగా పట్టణంలో నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త పూర్తి స్థాయిలో కృషి చేయాలన్నారు. జరగనున్న అసెంబ్లీ



ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటేందుకు కార్యకర్తలు నాయకులు సైనికుల పనిచేయాలన్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని మూడు రోజులపాటు పైలెట్ పాదయాత్ర 14,15,16,17,18, 19,20,21,22, 23,26,27,30,31 వార్డులో కొనసాగనుందన్నారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి పాత తాండూరు కోటేశ్వర ఆలయం, నిజాం షాహి దర్గాలో ప్రార్థనల తో



పాదయాత్ర ప్రారంభం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వీణ శ్రీనివాస్ చారి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నర్సింలు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తెలంగాణ రాష్ట్రం సంక్షేమం అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి మద్దతుగానే బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండలంలోని ఇందూర్, మంబాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో ఎంపీటీసీ ప్రవీణ్ పటేల్, సర్పంచ్ శ్రావణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు నిరంతర ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఘనత మన



ముఖ్యమంత్రిదే అని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు



తెలియజేయాలన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తిరుగులే దన్నారు తాండూరులో బంపర్ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులు, చౌడాపూర్ మండలం మందిపాల్ గ్రామం నుంచి 10 మంది యువకులు, యాబాజిగూడ గ్రామానికి చెందిన 22 మంది కాంగ్రెస్ నాయకులు, పరిగి పట్టణ కేంద్రంలోని 8వ వార్డుకు చెందిన బీజేవైఎం కార్యదర్శి సయ్యద్ పల్లి శ్రీనివాస్, నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వారి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను చూసి ఎంతో మంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. గత కాంగ్రెస్ పాలనలో చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ 9 ఏళ్లలో చేసి చూపించారని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా కొనసాగుతుందని అన్నారు. కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు.కనుక కార్యకర్తలు కష్టపడి పనిచేసి బీఆర్ఎస్‌ని



గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, బసిరెడ్డిపల్లి గ్రామ యువకులు అఖిల్, సోయాబ్, ఇమ్రాన్ అలీ, సోహెల్, దియాజ్, చాంద్ పాషా, షఫీ, ఆదిల్, ఫయాజ్, రోషన్, ఖదీర్, తలీం,అబ్దుల్ రెహ్మాన్, అమజ్జ్, అమీర్, అబ్దుల్లా, ఇలియాజ్, సైఫ్ అలీ, కాజు, రహీమ్, అసిఫ్, ఇర్ఫాన్, హుజైర్, అర్షాద్, కిట్టు, ఉమర్, శ్రీకాంత్, ఫిరోజ్, సాయి, ఎస్పీ పవన్ కుమార్, టిల్లు, కిరణ్,నర్సింహులు, నరేష్,ఆదిత్య, నర్సింహులు, అమీర్, వికాస్,సాయి ప్రణీత్, శేఖర్, విజయ్,రమేష్,రామ్ ప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఏఎస్ఐ సూర్య నారాయణ చారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వాహన దారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై, ఆన్‌లైన్ మోసలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయసు నిండిన వారే విధిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత వాహనాలు నడపాలన్నారు. పోలీస్ సిబ్బంది హిరలాల్, శ్రీనివాస్, చంద్ర శేఖర్, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-దోమ**

పరిగి అసెంబ్లీ బరిలో ఉండడం ఖాయమని కాసాని వీరేష్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పరిగి అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తారా, చేయరా, అసలు రేస్ లో ఉంటారా ఉండరా, అని ఎవరికీ ఎలాంటి అనుమానం అవసరం లేదన్నారు. **నవతెలంగాణ-పరిగి**





పెద్ద ఎత్తున్న తెలంగాణలో అభివృద్ధి పనులు

- **ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**

నవతెలంగాణ-షాద్‌నగర్

దేశంలో ఎక్కడ లేని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని, కేసీఆర్ రాక ముందు అభివృద్ధి కేసీఆర్ వచ్చాక అభివృద్ధి గురించి ప్రజలు మాట్లాడుకుంటున్నారని ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం, గంట్లవెల్లి, శేరిగూడ, మధురపూర్ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రజలకు అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మీ ద్వారా ప్రతి పెదకుటుంభానికి లక్ష రూపాయలు ఇచ్చి భరోసాగా నిలిచారని అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా ఇంటికే నల్ల నీటిని అందించిన చరిత్ర బీఆర్ఎస్‌ది అన్నారు. అభివృద్ధి చేసే ప్రభుత్వానికి మరొక్కసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, బక్కన్న యాదవ్ ఎలికట్ట సర్పంచ్ సాయి ప్రసాద్ యాదవ్, అన్నారం సర్పంచ్ రాములు గౌడ్, రంగయ్య గౌడ్, కమ్మదనం మాజీ సర్పంచ్ యశోద యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం పోయినా పార్టీ మారేది లేదు అవకాశం ఇవ్వండి

- **కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేనా భీమ్ భారత్**



నవతెలంగాణ-చేవెళ్ల

ప్రాణం పోయినా పార్టీ మారేది లేదని, నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేనా భీమ్ భారత్ అన్నారు. గురువారం చేవెళ్ల కేజీఆర్ గార్డెన్‌లో చేవెళ్ల మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పామేన భీమ్ భారత్ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిస్తే ఉంటావా..పోతావా అంటున్నారు. ప్రాణం పోయినా పార్టీని వదలను అన్నారు. కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఓబీసీఎల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు దేవర సమతా రెడ్డి, అసెంబ్లీ యోజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపల్లి పెంటారెడ్డి, యువజన మండల యూత్ అధ్యక్షుడు మధ్యల శ్రీనివాస్, మైనారిటీ నాయకులు మహమ్మద్ ఖదీర్ పాషా, వాజిద్ భాయ్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ ఎంపీటీసీ కృష్ణవేణి రాములు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, అనంతరాములు గౌడ్, కావలి వెంకటేష్, డీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పాండు యాదవ్, యాలాల్ మహేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- **మంత్రి మహేందర్‌రెడ్డి**

నవతెలంగాణ-షాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని సమాచార పౌరసంబంధాలు, గనులు భూగర్భవనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ చౌరస్తా నుండి షాబాద్ వరకు భారీ బైక్ ర్యాలీ జడ్పీచైర్పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీ గడ్డం రం జిత్రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్యలతో కలిసి నిర్వహించారు. షాబాద్ మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి అంబేడ్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన ప్రజా ఆశీర్వాదసభలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని అతిపెద్ద పారిశ్రామిక హబ్‌గా చందన్వెళ్లి, సీతారాంపూర్ రూపాంతరం చెందుతుందని అన్నారు. భవిష్యత్‌లో షాబాద్ మండలం ప్రపంచస్థాయిలో గుర్తింపు వచ్చే



అవకాశం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో ఇక్కడి రైతులకు త్వరలోనే నీరు వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లను నమ్మి ప్రజలు మోసపోవద్దు అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జడల లక్ష్మీరాజేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్



శేఖర్రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింగ్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్లు శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య, స్వప్నానర్సింహారెడ్డి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీరాంరెడ్డి, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, కృష్ణగౌడ్, శ్రీనివాస్ గౌడ్, జంగయ్య, చం ద్రశేఖర్, దర్శన్, జయమ్మ, మహేందర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు గోపాల్నాయక్, నాయకులు రాజేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, మద్దూర్ మల్లేష్, రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- **ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జి. రమేష్ బాబు**

నవతెలంగాణ-కొడంగల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు కొడంగల్ మున్సిపల్‌లోని నాలుగో వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్నం నరేందర్ రెడ్డి తరపున కోడంగల్ మున్సిపల్‌లోని నాలుగో వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు, కోడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పట్నం నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రమేష్ , బిఆర్ఎస్ కార్యకర్తలు యు. రమేష్



బాబు, జగన్, దస్తప్ప, శివశంకర్, కేశవ్, శ్రీను, రాజు, సురేష్, కృష్ణ, నర్సింహులు, దేవరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కలిసి కట్టుగా కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి







- **సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి**
- **కడ్తాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం**
- **కసిరెడ్డికి మద్దతుగా కనివిని ఎరుగని రీతిలో భారీ ర్యాలీ**

నవతెలంగాణ-ఆమనగల్

కలిసి కట్టుగా పనిచేసి కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని సీడబ్ల్యూసీ సభ్యులు డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి పిలుపునిచ్చారు. కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో మండలస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. స్థానిక ఎస్ఎల్ఆర్ గార్డెన్‌లో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్, ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరై మాట్లాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి సోనియా గాంధీకి బహుమతిగా పంపాలని



చెప్పుకొచ్చారు. ఎలాంటి భేషజాలు లేకుండా అందరూ ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ జెండా ఎగురడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. అంతకు ముందు కడ్తాల్ మండల కేంద్రం నుంచి ఫంక్షన్ హాల్ వరకు కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా వేల సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన ర్యాలీ పలువురిని ఆలోచింప చేసింది. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా, మండల అధ్యక్షులు రవికాంత్ గౌడ్, కేతావత్ హీరాసింగ్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, సర్పంచ్లు శంకర్, పాండు నాయక్, రాము, హంస మోత్య నాయక్, భారతమ్మ విఠలయ్య, సీనియర్ నాయకులు జవాహర్ లాల్ నాయక్, మల్లేష్ గౌడ్, హన్మా నాయక్, ఎక్బాల్ పాషా, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్ పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు నేనావత్ అనురాధ పత్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు బంధు అమలు చేయకూడదని ఎలక్షన్ కమిషన్‌కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేసిన సందర్భంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. నేనావత్ పత్య నాయక్, పొనుగోటి అర్జున్ రావు కార్యకర్తలు పాల్గొన్నారు.**నవతెలంగాణ-ఆమనగల్**

కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య

షాబాద్ : కడుపునొప్పి భరించలేక యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాగర్కుంట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగరక్కుంట గ్రామానికి చెందిన చిర్ర రమేష్ (23) ట్రాలీ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

కదలికలేని కాంగ్రెస్..కాలు దువ్వుతున్న బీఆర్ఎస్

- **ఇంటింటికీ బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**
- **ఇంకా ఖరారు కానీ కాంగ్రెస్ అభ్యర్థిత్వం**
- **అయోమయంలో కాంగ్రెస్ క్షేత్రస్థాయి క్యాడర్**
- **పార్టీ నేతలను కలుస్తున్న బీజేపీ అభ్యర్థి**

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

అభ్యర్థి ఎవరైనా గెలిపిస్తామన్న కాంగ్రెస్ నేతల మాటలు నీటిమూటలయ్యాయి. మొదటి విడదతలో అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఆశావాహులు ఇండ్లకే పరిమితమయ్యారు. కాలు కదపడం లేదు. గడపదాటడంలేదు. పార్టీ కోసం ప్రచారం నిర్వహించడం లేదు. తన పేరు ప్రకటిస్తేనే ప్రచారపర్వంలో దిగుతామంటున్నారు. దాంతో ఆ పార్టీ శ్రేణులు ఆశావాహుల పట్ల మండిపడుతున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల ప్రచారాన్ని మధ్యలోనే వదిలేశారు. ఇక కాంగ్రెస్ కదలిక లేకుండా ఇంటికే పరిమితమయ్యింది. మరో వైపు బీఆర్ఎస్ కాలు దువ్వుతోంది. ప్రచార పర్వాన్ని ఉధృతం చేసింది. బూత్ స్థాయి క్యాడర్‌కు ప్రచార బాధ్యతలు అప్పగించింది. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ఆయన కుమారుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి సైతం ప్రచార పర్వాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. కదలికలేని కాంగ్రెస్ ఇంటికే పరిమితమైతే.. బీఆర్ఎస్ ప్రచార పర్వంలో కాలు దువ్వుతోంది.

మంచిరెడ్డి క్షేత్రస్థాయి ప్రచారం

అధికార పార్టీ తన ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతోంది. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాలుగో సారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అభ్యర్థిత్వం ఖరారు కాక ముందే ప్రభుత్వ కార్యక్రమాల పేరుతో ప్రచారంలో మునిగి తేలారు. అభ్యర్థిత్వం ఖరారయ్యిన తరువాత మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రచార పర్వాన్ని ఉధృతం చేశారు. ఆ పార్టీలోనూ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న క్యామ మల్లేష్ వంటి నాయకులు కలిసి



మంచిగా చేసుకున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుతో మాట్లాడిస్తున్నారు. బూత్ స్థాయి కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒక్కో భూత్‌లోని ప్రతి కార్యకర్తకు 43ఓట్ల బాధ్యతలు కేటాయించారు. అందుకు సోషల్ మీడియాను ఉపయోగించుకుంటున్నారు. ఆ ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించాలని దిశ నిర్దేశం చేశారు. మండల, మున్సిపాలిటీ స్థాయి సమావేశాలను సైతం పూర్తి చేశారు. యువజన విభాగం సమావేశాలు సైతం పూర్తి చేశారు. ఇక గ్రామాల వారిగా సమావేశాలకు ప్లాన్ చేస్తున్నారు. నామినేషన్ల రోజు గెలుస్తున్నామన్న ప్రచారాన్ని కల్పించేందుకు భారీ జనసమీకరణకు ప్రణాళిక వేస్తున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి తన ప్రచారాన్ని గురువారం ప్రారంభించారు. ప్రతి ఇంటిని తట్టారు. మరోసారి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఇబ్రహీంపట్నంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తున్నారు. మరోవైపు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అబ్దుల్లాపూర్ మెట్ మండలంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఆ మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. వచ్చేనెల మూడవ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. అప్పటికే నియోజకవర్గాన్ని చుట్టి మొదటి విడత ప్రచారాన్ని పూర్తి చేయాలని ఆ పార్టీ భావిస్తోంది.

కదలిక లేని కాంగ్రెస్...

కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు ఎక్కువయ్యారు. ఆ పార్టీ ఈ నెల 15వ తేదీన మొదటి విడత ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించింది. ఆ జాబితాలో ఇబ్రహీంపట్నం అభ్యర్థి ప్రక్కన లేకపోవడంతో ఒక్కసారిగా ఆ పార్టీ ఆశావాహుల్లో ఆందోళన మొదలైంది. మరోవైపు ఇబ్రహీంపట్నం సీటు సీపీఐ(ఎం) కేటాయిస్తారన్న ప్రచారం సైతం ప్రసార మాధ్యమాల్లో విస్తృతంగా సాగింది. ఇప్పటికే అదే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సీటుపై సీపీఐ(ఎం) కూడా గట్టిగానే పట్టుబడుతోంది. అభ్యర్థిత్వం తేలే వరకు కాంగ్రెస్ ప్రచారానికి దూరంగా ఉంటుంది. మొదటి విడత ప్రకటన రోజు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడలో పర్యటించారు. అభ్యర్థిత్వం లేకపోవడంతో ప్రచారాన్ని మల్‌రెడ్డి రంగారెడ్డి మధ్యలోనే వదిలేశారు. గాంధీభవన్ బాట పట్టారు. మళ్లీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాలు పెట్టలేదు. ఇంటికే పరిమితమయ్యారు దసరా ఉత్సవాల సందర్భంగా తన పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగృహంలోనే జరుపుకున్నారు. పార్టీ ప్రచారాన్ని పక్కకు నెట్టారు. ఇటీవల రెండవ జాబితా ఖరారు అయిందని, ఆ జాబితాలో తన పేరు ఉన్నట్లుగా నకిలీ జాబితాను ప్రసారమాధ్యమాల్లో ఆయన అనుచరులు వైరల్ చేశారు. ఆ వెంటనే మరో నాయకుడు దండం రాంరెడ్డి తనకే టికెట్టు వస్తుందని ప్రచారం చేసుకున్నారు. దీంతో పాటు నకిలీ జాబితా ప్రసార మాధ్యమాల్లో హాల్‌చల్ చేసింది. మర్రి నిరంజన్ రెడ్డి సైతం ఇంకా టికెట్ పైనే ఆశలు పెట్టుకున్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నమ్ముకున్న నిరంజన్ రెడ్డి తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తూనే ఉన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సైతం కాంగ్రెస్‌లో చేరిక దాదాపు లాంచనమే అంటున్నారు. ఆయన కూడా మర్రి నిరంజన్ రెడ్డి వైపే నిలిచే అవకాశాలున్నాయి. నిరంజన్‌రెడ్డి కోసం వెంకట్‌రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. బీజేపీ అభ్యర్థిగా ఊహించిన విధంగా నోముల దయానందగౌడ్‌ను వరించింది. ఇప్పటికే సీనియర్ నాయకులను ఆయన కలుస్తూ ఎన్నికల్లో కలిసి రావాలని వేడుకుంటున్నారు. ఏదేమైనా ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ కాలు కదపకపోగా, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి తన ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు.



అభివృద్ధికి పట్టం కట్టాలి

- **బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుల మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి చూసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికే పట్టం కట్టాలని ఆ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 4, 5వార్డుల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ విజయాన్ని కోరుకుంటు న్నారన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందాయన్నారు. కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాష్ట్రంలో కేసీఆర్ గెలవాలని పిలుపునిచ్చారు. అనంతరం యువజన విభాగం సమావేశం నిర్వహించారు. మంచిరెడ్డి విజయానికి యువత కీలకంగా పని చేయాలన్నారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా యువతకు అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కిందన్నారు. గ్రామాల్లో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ నెల 31న 5వేల మందితో యువజన సభను నిర్వహించనున్నామన్నారు. 30 రోజుల పాటు ప్రతివాడలో ప్రతి ఓటర్‌ని కలిసి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే మంచిరెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు సుజాత రవీందర్, సుధాకర్, బాను, జగన్, నాయకులు నాయకులు తాళ్ల మహేష్ గౌడ్, ఆకుల సురేష్, నియోజకవర్గ యువజన విద్యార్థి విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీష్, నూతనగంటి శేఖర్, భరత్, కందారి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



చేవెళ్ల ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి

- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామేనా భీమ్ భరత్**

నవతెలంగాణ-శంకరపల్లి



చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రజలు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అభ్యర్థి పామేనా భీమ్ భరత్ ప్రజలను కోరారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గంలో శంకర్పల్లిలోని హైదరాబాదు రోడ్డులో పల్లె రుచులు పైన కాంగ్రెస్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల గడ్డ కాంగ్రెస్ అడ్డ అని పేరున్న చేవెళ్లను మరోసారి గెలిపించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, మండల్ మున్సిపల్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, వై. ప్రకాష్ గుప్తా, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు మైసయ్య, మోహన్, సుధాకర్ రెడ్డి, సిహెచ్ ప్రశాంత్, రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్**
- **పార్టీ కార్యాలయంలో పాషా, నరహరి 34వ వర్ధంతి**

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్ పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో వారి 34వ వర్ధంతిని నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలన్నారు. దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి, అంటరానితనంపై అనేక పోరాటాలు నిర్వహిస్తు ప్రజలను చైతన్యం చేస్తున్న కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరిని 1989లో భూస్వామ్య శక్తులు హత్య చేశాయన్నారు. ప్రజల మన్నలు పొందుతు అనేక గ్రామాల్లో పోరంబోకు, గైరాన్, అసైన్మెంట్ భూములు పేదలకు పంచిన చరిత్ర వారికి ఉందని గుర్తు చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా పాషా పార్టీని విస్తరిస్తూ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న తరుణంలో మంచాల మండలం ఎంపీపీగా నరహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఎన్నికై ప్రజలకు నిస్వార్థ సేవ చేశారన్నారు. పాషా, నరహరి,



కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలను సహించని కాంగ్రెస్, మతోన్మాదం ఆర్ఎస్ఎస్ శక్తులు 1989 అక్టోబర్ 26న లింగంపల్లి గేటు వద్ద దారి కాచి అతి దారుణంగా హత్య చేశారన్నారు. వారు మరణించి నేటికి 34 సంవత్సరాలు గడుస్తున్న వారి పోరాట స్ఫూర్తితో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా కృషి చేస్తుందన్నారు. ప్రజా పోరాటాలే కామ్రేడ్ పాషా, నరహరికి నిజమైన నివాళులన్నారు. ఆనాడు వారి నాయకత్వంలో పంపిణీ చేసిన భూములు నేటి పాలకులు కంపెనీల పేరుతో కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్, నాయకులు గణేష్, పి.జగన్, సీహెచ్ బుగ్గరాములు, ఎ.వెంకటేష్, నర్సింహ, ఎం.ఆనంద్, విఘ్నేష్, ముసిలయ్య, వీరేష్, శంకర్, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి శంకర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్‌కారత్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు జడ్పీటీసీ ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామానికి చెందిన నీలల్ల వసంత, బాదం జయమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ గురువారం స్థానిక నాయకులతో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్‌తో కలిసి చరికొండ, పల్లె చెల్క తాండా బూత్ కమిటీలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య, సర్పంచ్లు భారతమ్మ నర్సింహ గౌడ్, లోకేష్ నాయక్, గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి, ఉపసర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల భర్తీకి ఆహ్వానం

షాబాద్ : షాబాద్ ఆదర్శ పాఠశాల (కళాశాల)లో ఉపాధ్యాయులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎల్. శ్రీవాచ్య గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 31 వరకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. టీజీటీ హిందీ, పి జి టి జియోలజి, కామర్స్ భోదించుటకు అర్హత కలిగిన అభ్యర్థులు ఆదర్శ పాఠశాలలో దరఖాస్తులు అందచేయాలని కోరారు.

పరిగి మండల పరిధిలోని మాదారం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు సాయిరాం, నాయకులు డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



నవతెలంగాణ-పరిగి



కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

- కాంగ్రెస్ సీనియర్ యర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- అందరు కలిసి కసిరెడ్డిని గెలిపించుకుందామని పిలుపు

నవతెలంగాణ-ఆమనగల్



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆమనగల్ పట్టణంలోని తన ఫౌండేషన్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, తన అభిమానులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. అధిష్టానం ఆదేశాల మేరకు కల్వకుర్తి అసెంబ్లీలో కాంగ్రెస్ జెండా ఎగురడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోస్తున్న కుటుంబానికి చెందిన తాను శక్తివంచన లేకుండా కష్టపడి అధిష్టానం ప్రకటించిన కసిరెడ్డి నారాయణరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. గత సంవత్సర కాలంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి తనతో కలిసి నడిచిన కాంగ్రెస్ టీం సభ్యులు అందరు ఇక ముందు కూడా అదేవిధంగా పనిచేసి కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తక్కువ సమయంలో కనివిని ఎరుగని రీతిలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వలాభం మానుకొని పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగడం హర్షనీయం అన్నారు. పార్టీ బలోపేతానికి సుంకిరెడ్డి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనకు సముచిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సుంకిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

పాషా, నరహరిల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్

నవతెలంగాణ-తుర్కయంజాల్



సీపీఐ(ఎం) పార్టీ రంగారెడ్డి జిల్లా ఉద్యమ నిర్మాతలు, బడుగు బలహీవర్గాల ఆశా జ్యోతులు కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరిల 34వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ రాగన్నగూడలోని పార్టీ జిల్లా కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలన్నారు. దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి, అంటరానితనంపై అనేక పోరాటాలు నిర్వహిస్తు ప్రజలను చైతన్యం చేస్తున్న కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరిని 1989లో భూస్వామ్య శక్తులు హత్య చేశాయన్నారు. ప్రజల మన్నలు పొందుతు అనేక గ్రామాల్లో పోరంబోకు, గైరాన్, అసైన్మెంట్ భూములు పేదలకు పంచిన చరిత్ర వారికి ఉందని గుర్తు చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా పాషా పార్టీని విస్తరిస్తూ అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న తరుణంలో మంచాల మండలం ఎంపీపీగా నరహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఎన్నికై ప్రజలకు నిస్వార్ధ సేవ చేశారన్నారు. పాషా, నరహరి, కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలను సహించని కాంగ్రెస్, మతోన్మాదం ఆర్ఎస్ఎస్ శక్తులు 1989 అక్టోబర్ 26న లింగంపల్లి గేటు వద్ద దారి కాచి అతి దారుణంగా హత్య చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు గోరేంకల నర్సింహ, నాయకులు యం సత్యనారాయణ, ఐ భాస్కర్, జే ఆశీర్వాదం, బి శంకరయ్య, ఆర్ ప్రశాంత్, కుంచెం వెంకటకృష్ణ, తోడే కృష్ణ కుమార్, మండల విజయ్ కుమార్, దోమలపల్లి శ్రీధర్, మద్దెల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పాషా,నరహరి ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య

నవతెలంగాణ-మంచాల



పాషా, నరహరి ఆశయ సాధన కోసం పని చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య అన్నారు. గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో పాషా, నరహరి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాషా, నరహరి స్ఫూర్తితో ప్రజా, కార్మిక పోరాటాలు నిర్వహించాలన్నారు. దున్నేవానికి భూమి కావాలని, వెట్టి చాకిరి, అంటరానితనంపై అనేక పోరాటాలు నిర్వహిస్తు ప్రజలను చైతన్యం చేస్తున్న కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరిని 1989లో భూస్వామ్య శక్తులు హత్య చేశాయన్నారు. ప్రజల మన్నలు పొందుతు అనేక గ్రామాల్లో పోరంబోకు, గైరాన్, అసైన్మెంట్ భూములు పేదలకు పంచిన చరిత్ర వారికి ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగిళ్ళ శ్యామ్ సుందర్, జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, రావుల జంగయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివెరు రాజు, రంగాపూర్ సర్పంచ్ డబ్బి కార్ మమత అజయ్ బాస్, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, కాళ్ళ జంగయ్య, అన్నారం లెనిన్, సయ్యద్ హాఫిజ్ పాషా, నూకం రవి, చీదేడ్ సర్పంచ్ బైరిక రమా కాంత్‌రెడ్డి, నాయకులు వెంకయ్య, యాదగిరి, డబ్బి కార్ అజయ్ బాస్, సయ్యద్ రజాక్ పాషా, చంద్రయ్య పాండు, వెంకటేష్, మహేష్, సుధాకర్, హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

'కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి'

నవతెలంగాణ-శంకరపల్లి



చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి పామేనా బీమ్ భరత్ గెలుపు కోసం నియోజకవర్గంలోని మైనార్టీ సోదరులందరూ ఎంతో కృషి చేస్తున్నారని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్ అన్నారు. గురువారం శంకరపల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈసారి చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయ మన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనారిటీలకు ఎలాంటి అభివృద్ధి పథకాలు సంక్షేమ పథకాలు అందలేదన్నారు. ఆ పార్టీకి సంబంధించిన వారికి మాత్రమే అందాయని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు.




మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించండి

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య**

నవతెలంగాణ-చేవెళ్ల

మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండలంలోని సింగప్పగూడ, న్యాలట, రామన్న గూడ తదితర గ్రామాలలో ప్రజా ఆశీర్వాద యాత్రలో బాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్యకి ప్రజలు అభివాదం నీరాజనాలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని అన్నారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేయాలనే కుట్ర చేస్తున్నారని తెలిపారు. సంక్షేమ సారథి అయిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, అదేవిధంగా తెలంగాణ ప్రగతి అభివృద్ధిని కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బీజేపీ మాయమాటలు నమ్మొద్దని సూచించారు. కేసీఆర్ పథకాల్ని పెంచి ఇస్తామని కాంగ్రెస్ పాత హామీలు ప్రకటిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇవ్వని పార్టీ.. తెలంగాణలో ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. రైతులను అరిగోస పెట్టిన కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతామన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరసలో నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఇటీవల రైతులకు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి, ఎంపీటీసీల ఫోరం



మండల అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, ఆయా గ్రామాల సర్పంచులు రహిమాబేగం, లక్ష్మి సత్యనారాయణ, భీమయ్య, మల్లారెడ్డి, ఎంపీటీసీలు సత్యనారాయణ చారి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ బాల్ రాజ్, మాజీ వైస్ ఎంపీపీ శివానందం, రామన్న గూడ గ్రామ సర్పంచ్ నడిమొళ్ల లావణ్యశంకర్, మల్లారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, దామరిగిద్ద గ్రామ సర్పంచ్ వెంకటేశం గుప్తా, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, మాజీ డైరక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి, నాగార్జున రెడ్డి, మాణిక్య రెడ్డి పాల్గొన్నారు.



కల్వకుర్తి అభివృద్ధే లక్ష్యం

- **జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**
- **గోవిందాయిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆచారి**

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధే తన లక్ష్యమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. కడ్తాల్ మండలంలోని గోవిందాయిపల్లి గ్రామంలో గురువారం స్థానిక బీజేపీ నాయకులతో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమన్నారు. ఒకే పార్టీని నమ్ముకొని కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆరవసారి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఒకసారి అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఆచారి సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ఆమనగల్ మాజీ జడ్పీటీసీ సభ్యులు కండె హరిప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షులు మన్య నాయక్, గిరిజన మోర్చా అధికార ప్రతినిధి రాందాస్ నాయక్, ప్రధాన కార్యదర్శి సాయిలాల్ నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా ఎన్నికల కమిటీ నాయకులు రెడ్య నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జంగం వెంకటేష్, నాయకులు వెంకటేష్, శ్రీశైలం, సందీప్, కేకే శ్రీను, శ్రీకాంత్ సింగ్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి చేరికలు

నవతెలంగాణ-కుల్కచర్ల



కుల్కచర్ల మండలం రాంనగర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు గురువారం బీజేవైఎం మండల అధ్యక్షులు గడుసు మహిపాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి, అసెంబ్లీ కన్వీనర్ నరసింహ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారు యువకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కేశవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు దోమ రమేష్ కుమార్, కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, హనుమంతు, బచ్చయ్య, రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి బీజేపీ బలోపేతం

నవతెలంగాణ-షాబాద్

గ్రామస్థాయి నుండి బీజేపీని బలోపేతం చేయడానికి బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు భాజపా యువ మోర్చా కార్యదర్శి కూతురు మహేందర్ అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని మాచన్ పల్లి గ్రామంలో బూత్ కమిటీ సమావేశాలను బూత్‌ల అధ్యక్ష కార్యదర్శులతో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి ఘన విజయం సాధించేలా గ్రామస్థాయి నుండి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో సాయి, శివ, నవీన్, వివేక్, అరుణ్, మల్లేష్, హరికృష్ణ, బాలు, అంజి, నికెల్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



కలిసి పని చేస్తాం తాండూరులో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- **28న తాండూరులో కాంగ్రెస్ బస్సు యాత్ర ప్రారంభం**
- **హాజరుకానున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డీకే శివకుమార్**
- **కాంగ్రెస్ నాయకులు బుయ్యని మనోహర్ రెడ్డి, ధారాసింగ్, ఉత్తం చందు, జనార్ధన్ రెడ్డి**

నవతెలంగాణ-తాండూరు



తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా కలిసి పని చేస్తామని తాండూరు కాంగ్రెస్ నాయకులు బుయ్యని మనోహర్ రెడ్డి, ధారా సింగ్, ఉత్తం చందు, జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణ కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాండూర్ నియోజకవర్గం లో ఇదివరకు రెండు గ్రూపులుగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు అందరం కలిసి పోయామని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేస్తామన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు పూర్తిస్థాయిలో పని చేస్తామన్నారు. అదేవిధంగా తాండూర్ పట్టణ కేంద్రంలో ఈనెల 28న ప్రారంభం కానున్న కాంగ్రెస్ బస్సు యాత్ర కార్యక్రమానికి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ , బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి, పెదేముల్ వైస్ ఎంపీపీ మధులత, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరు



- **కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్**

నవతెలంగాణ-కేశంపేట

షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కేశంపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. మండలాధ్యక్షులు వీరేశం,శ్రీధర్ రెడ్డి,జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిని ఆయన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వార్డు సభ్యులు శ్రీను, భోగ మల్లయ్య, శ్రీశైలం యాదవ్, రవీందర్ యాదవ్, వెంకటాపురం శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్, బోగు శ్రీకాంత్ యాదవ్, ప్రవీణ్ యాదవ్ భోగ మనోహర్, భోగ నవీన్, భోగ శ్రీశైలం, బొజ్జం రాజు, భోగ మల్లేష్, దూరమొని సాయి, రాఘవేందర్, మంచి మల్లేష్, మంచే ప్రవీణ్, భోగ శ్రీను, భోగ ప్రశాంత్, అనమోని పాండు, పిల్లి అరుణ్, పోషమోని మల్లేష్, మంచే శ్రీశైలం, భోగా కుమార్, భోగరాజు, పిల్లి శ్రీశైలం, భోగ రాము, బోగా లక్ష్మణ్, భోగ లక్ష్మణ్, భోగ శ్రీశైలం, భోగ మల్లేష్, పిల్లి శ్రీకాంత్, అనిల్, భోగ దశరథ, మంచి విష్ణు, కుమ్మరి శివ, మంచి ప్రవీణ్, భోగ చిన్న నవీన్, అనుముని సాయిలు, పంచ శ్రీకాంత్, తలసాని పవన్, బండ కృష్ణయ్య, మంచి శివ, బుజ్జమహేలేష్, బండ మల్లేష్, పోషమోని వెంకటేష్, బొజ్జం ప్రవీణ్, పాండు శ్రీశైలం పర్వతాలు కుంభం రాజు, మరియు మహిళా నాయకురాలు యాదమ్మ యాదవ్, మనోహర్ యాదవ్, వీరితోపాటు మరి కొంతమంది పార్టీలో చేరినట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఏగ్రామానికి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు సొంత గూడైనా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతుండడంతో ఇతర పార్టీల నాయకుల్లో గుండెల్లో గుబులు పుడుతుందన్నారు. పరిపాలనలో మార్పు కోరుకుంటున్నా వారంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీదే విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంచే పాండు యాదవ్ ,బొజ్జం శ్రీశైలం యాదవ్, భోగ మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, గిరి యాదవ్, శ్రీకాంత్, రామ్ రెడ్డి, అందమోహం, మాజీ మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి, ఇబ్రహీం, కరుణాకర్ రెడ్డి, రావుల పెంటయ్య, తుపాకుల శేఖర్, అందే మోహన్, చాంగారి రవి, రాయికల్ శ్రీనివాస్, శ్రీధర్, ముబారక్, అశోక్, నవీన్, నెహ్రూ నాయక్,మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అవగాహన పెంచే లక్ష్యంతో బ్రేక్స్ ఇండియా కస్టమర్ ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఆటో గ్యారేజీలు, రిటైలర్లకు అవగాహన పెంచే లక్ష్యంతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కస్టమర్ ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్టు సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఫ్రిక్షన్, ఆఫ్టర్‌మార్కెట్ బిజినెస్ సుజిత్ నాయక్ తెలిపారు. ఈ ప్రోగ్రామ్ పదమూడు రాష్ట్రాలలో తొంబై నగరాలు, పదిహేడు వేల కిలోమీటర్లకు పైగా కవర్ చేస్తోందన్నారు. బ్రేక్స్ ఇండియా దేశంలోని ప్రముఖ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీలోనూ, సరఫరాలోనూ, ఆఫ్టర్‌మార్కెట్లోనూ ప్రసిద్ధి చెందినదని, మొట్టమొదటి పాన్ ఇండియా కస్టమర్ ఎంగేజ్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్రేక్స్ ఇండియా వ్యాన్ ఈ వారం చెన్నైలోని బ్రేక్స్ ఇండియా ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించినట్టు తెలిపారు. ఈ రోడ్డు షో కన్యాకుమారిలో మొదలై మధురై, బెంగళూరు, హైదరాబాద్ మీదుగా నాగ్‌పూర్, ఝాన్సీ, ఇండోర్, జైపూర్, గురుగ్రామ్, చండీగఢ్, అనేక ఇతర నగరాల మీదుగా కాశ్మీర్ చేరుకుంటుందన్నారు. ఈ రోడ్‌షోలో క్విక్ బ్రేక్ సర్వీస్ (క్యూబీఎస్), ఆథరైజ్డ్ సర్వీసెస్ సెంటర్స్ (ఏఎస్‌సీ) వంటి బ్రేక్స్ ఇండియా ముందుగా ప్రారంభించిన కార్యక్రమాలపై కూడా దష్టి సారించినట్లు పేర్కొన్నారు. బ్రేక్స్ ఇండియా యాత్ర మా మొబైల్ ట్రైనింగ్ సెంటర్కు పొడిగింపు అన్నారు. అతిపెద్ద పాన్ ఇండియా డైరెక్ట్ మార్కెటింగ్ ప్రోగ్రామని తెలిపారు. టీవీఎస్ - గర్లింగ్, టీవీఎస్ - అపాచీ, టీవీఎస్ - స్రింటర్, రెవియా బ్రాండ్‌ల కింద రాపిడి, భాగాలు, ద్రవాలు, ఇంజిన్ ఆయిల్‌లలో విభిన్నమైన పోర్ట్‌ఫోలియోతో బ్రేక్స్ ఇండియా వేగంగా ఆఫ్టర్‌మార్కెట్ విభాగంలో విశ్వసనీయంగా పేరుపొందిందని తెలిపారు.

జైపాల్ యాదవ్‌ను గెలిపించాలి

- మిషన్ భగీరథ వైస్ ఛైర్మెన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్





నవతెలంగాణ-తలకొండపల్లి

బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మెన్, జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 60ఏండ్లలో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ చేసిందన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈసందర్భంగా 120 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. రైతుబంధు, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయొద్దని కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్, మాజీ జడ్పీటీసీ పద్మనరసింహ, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, ఎంపీటీసీ పెంటమ్మ కుమారుడు రామస్వామి, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు దుడ్డు మల్లేష్,స్కూల్ కమిటీ చైర్మన్ దుడ్డు మల్లయ్య, మాజీ వార్డ్ మెంబర్ కాలే శేఖర్,పర్వతాలు, జంగయ్య, మాజీ సర్పంచ్ మల్లమ్మ, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, సర్పంచ్లు రమేష్, లలిత జ్యోతయ్య, రమేష్, లక్ష్మీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



కామ్రేడ్ పాషా, నరహరిల ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.మధుసూదన్ రెడ్డి
- ఊరూరా మహనీయుల 34వ వర్ధంతి













నవతెలంగాణ-యాచారం

కామ్రేడ్ పాషా, నరహరిల ఆశయ సాధన కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.మధుసూదన్‌రెడ్డి సూచించారు. గురువారం యాచారం మండల పరిధిలోని ఊరూరా కామ్రేడ్ పాషా, నరహరి 34వ వర్థంతినియ పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని మేడిపల్లి, ధర్మన్నగూడ, చౌదర్పల్లి, నల్లవెల్లి, యాచారం, గున్ గల్, చిన్న తుండ్ల తదితర గ్రామాల్లో పాత్రేక్ష శ్రేణులు కామ్రేడ్ పాషా, నరహరిలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు మహనీయులు పేదల పక్షాన దున్నేవాడికే భూమి కావాలని, వెట్టి చాకిరి నశించాలని, భూస్వాముల దోపిడీ అంతమోదించాలని ఎర్రజెండా నాయకత్వాన వారు పోరాటం చేశారని గుర్తు చేశారు. వారు చేస్తున్న ప్రజా పోరాటాలు చూసి ఓర్వలేకనే నరాంతక భూస్వాములు, కాంగ్రెస్, బీజేపీ, ఆర్ఎస్ఎస్ గుండాలు 1989 అక్టోబర్ 26న వారిని ఆనాడు అతి కిరాతకంగా హత్య చేశారని తెలిపారు. భూస్వామ్య గుండాలు మహనీయులను భౌతికంగా దూరం చేసిన, వారి ఆశయాలు ప్రజల మదిలోనే మెదులుతున్నాయని తెలిపారు. కామ్రేడ్ పాషా, నరహరి లు అందించిన పోరాట స్ఫూర్తి గొప్పదని చెప్పారు. రంగారెడ్డి జిల్లా నలుమూలల ఇబ్రహీంపట్నం గడ్డమీద నరహంతక భూస్వాములను గడగడలాడించిన చరిత్ర ఎర్రజెండాలదని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కమిటీ సభ్యులు పి.అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, ఆలంపల్లి జంగయ్య, అమీర్పేట మల్లేష్, ఎంజె వినోద్‌కుమార్, శ్రీమన్నారాయణ, ఉడుతల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అపార్టుమెంట్‌లో అగ్ని ప్రమాదం

- ఐదో అంతస్తులు చెలరేగిన మంటలు
- పరుగులు తీసిన స్థానిక ప్రజలు
- కాలి బుడిదైన విలువైన సామాగ్రి
- భారీగా ఆస్తి నష్టం, తప్పిన ప్రాణనష్టం
- మంటలు అదుపు చేసిన ఫైర్ సిబ్బంది



నవతెలంగాణ-గండిపేట్

మణికొండ మున్సిపాలిటీ పుప్పాల్‌గూడలోని ఓ అపార్టుమెంట్ గురువారం అగ్నిప్రమాదం చోటచేసుకుంది. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పుప్పాల్‌గూడలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ కులికుత్బ్‌షా అపార్టుమెంట్ ఐదో అంతస్తులో మంటలోస్తున్న విషయాన్ని స్థానికులు గమనించారు. వెంటనే వారు కిందకి పరుగులు తీశారు. అపార్టుమెంట్‌లోని రెండు బెడ్రూంలు,కిచెన్ రూం, హాల్ పూర్తిగా కాలిబుడిదైంది. స్థానికులు ఫైర్ స్టేషనర్‌కు సమాచారం అందించారు. అప్పటికే ఆపార్టుమెంట్‌లో పెద్దపెద్ద మంటలు వచ్చాయి. స్థానికులు నీళ్లుపోసే ప్రయత్నం చేశారు. మదాపూర్, వట్టినాగులపల్లి ఫైర్ స్టేషన్ నుంచి రెండు ఫైర్ ఇంజన్లు వచ్చాయి. మంటలు అదుపు చేశారు. ఆపార్టుమెంట్ పూర్తిగా కాలిబుడిగా మారింది. ఇంట్లో ఎవరకు లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. క్నాఈ విలువైన సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి.ోడ్లు చిన్నగా ఉండడంతో ఫైర్ ఇంజన్లు రావడానికి అలస్యమైంది. దీంతో అప్పటికే పూర్తిగా కాలిపోయాయి. జిల్లా ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ... పూర్తిగా మంటలను అదుపు చేశామన్నారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని పూర్తిగా దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మణికొండలోనే ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మణికొండ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, నాయకులు డిమాండ్ చేశారు. గతంలోనూ మణికొండలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీనికి కారణం మణికొండ మున్సిపల్ అది. కారులతో పాటు పాలక వర్గం కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్ద పెద్ద అపార్టుమెంట్ ఉన్నా.. రోడ్లు పెద్దగా లేకపోవడంతో పాటు ఉన్న రోడ్లను కబ్జాలు చేయడం ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.





'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

నవతెలంగాణ-కోడంగల్

దౌల్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఇంటింటికి తిరిగి ప్రజలకు కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చే స్పందన యువత , నిరుద్యోగుల నుంచి స్పందన వింటుంటే ఈసారి కచ్చితంగా కాంగ్రెస్



ప్రభుత్వం ఏర్పడుతుందని జిల్లా కార్యవర్గ సభ్యులు వీరన్న, ఎంపీటీసీ మంజుల దస్తప్ప ధీమా వ్యక్తం చేశారు. వార్డు మెంబర్ సాయిలు, అంజి, ఆనంద్, కురుమప్ప, నర్సిములు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో ఆధార్ అప్డేట్ సెంటర్‌ను గ్రామ సర్పంచ్ దాసరి కిష్టమ్మ, మాజీ ఎంపీటీసీ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సెంటర్ గ్రామంలో ఇంకా రెండు రోజులు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆధార్ అప్డేట్ చేయించుకునేవారు త్వరగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండు, మధు, రాజా, లింగం, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కమాన్ నుంచి తలకొండపల్లి మండల కేంద్రం వరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే పబ్బ మహేందర్ ఆధ్వర్యంలో 250 మంది కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ తలకోండపల్లి మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవుని పడకల్ శ్రీశైలం, శ్యామ్ సుందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి వెంకట్రాంరెడ్డి, రమేష్ యాదవ్ ఎంపీటీసీలు అంబాజీ, రమేష్, ఉప సర్పంచ్ అజీజ్, మాజీ శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు.

